కర్నూలు | నంద్యాల
వార్త
9 జూన్ 2025 సోమవారం పేజీలు 4


## భక్తుల సందడితో కిక్కిరిసిన శ్రీశైలక్షేత్రం..

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త :**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. క్యూలైన్లన్నీ సందండితో రద్దీని తలపించాయి. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతు తీరారు. ఈక్రమంలోనే దర్శనం కోరకు గంటల తరబడి సమయం చోటు చేసుకుంది. ఈ నేపథ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసిన భకు_లు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాస రావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.



## ఉచిత క్యూలైన్ల వద్ద కొబ్బరి కాయల దుఖాణం బంద్...!

**: అయోమయంలో మల్లన్న భక్తులు**



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త :**
భగవంతునికి, భక్తుడికి అనుసందనం అంభికా ధర్బార్ బత్తి అన్న టివి పబ్లిసిటిలా శ్రీశైలక్షేత్రం మల్లన్న దర్శించుకుందామని తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఈక్రమంలోనే చాల మంది భక్తులు మల్లన్న చెంత తమ మ్రెక్కులు తీరు చ్కోని కొబ్బరి కాయ శ్రీస్వామిఅమ్మవార్ల చెంత కొటి ట తమ మనసులోని మాటను వినువించుకోవడం సర్వసాధరనం. అయితే శ్రీశైల మల్లన్న దర్శనంనకు వెళ్లే ఉచిత క్యూలైన్ల వద్ద భక్తులకు అందుబాటులో కొబ్బరి కాయల దుఖాణం అందుబాటులో ఉంచారు దేవస్థానం అధికారులు. అయితే ఇటివలికాలంలో ఏమైందో ఏమో ఉన్నఫలంగా కొబ్బరికాయల దుఖాణం మూసివేయడంతో ఉచిత క్యూలైన్ల ద్వారా దర్శనంకు వెళ్లే భక్తులకు కొబ్బరికాయ జాడ అనేది మసకబారింది. కొబ్బరికాయ కొట్టి తమ గోడు మల్లన్నకు చెప్పుకుందామనే భక్తులకు ఉచిత క్యూలైన్ల నుండి అయోమయంలో ఊసురునా దర్శనంకు వెళ్లి పోవడం జరుగుతుంది. కొబ్బరి కాయల విక్రయ కేంద్రం మూసిన దేవస్థానం అధికారులు ప్రత్యమ్మన్యాయంగా కొబ్బరి కాయ దొరికే చోటు బక్తులకు తెలపకపోవడంతో ఇక్కట్లు పడుతున్నారు భక్తులు. రద్ది రోజుల్లో భక్తులు పెరిగితే కొబ్బరికాయల కొరకు ఉన్న కౌంటర్ వద్ద వెచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని భక్తులు వాపోతున్నారు. ఉచిత క్యూలైన్ల వద్ద భక్తులకు అందుబాటులో ఏర్పాటు చేసిన కొబ్బరి కాయల విక్రయ కేంద్రం మూసి వేయడంలోని అంతర్యం ఏమిటన్నది వెలుగు చూడాల్సి ఉందంటున్నారు భక్తులు. ఏది ఏమైనప్పటికి ఉచిత క్యూలైన్ల వద్ద భక్తుల కొరకు దేవస్థానం ఏర్పాటు చేసిన కొబ్బరికాయల విక్రయ కేం ద్రంను తేరచి భక్తులు అందుబాటులో ఉంచాలని భక్తులు కొరుతున్నారు.

# మందగమనం..రుతు పవనం..!



"రోహిణి కార్తె ప్రభావం ఉండదని భావించిన వాతావరణ నిపుణుల అంచనాలను తలకిందులు చేస్తూ వానలు కురిసాయి.. ముఖ్యంగా రోహిణి ఈ నెల 7వరకు ఉంది.. అయితే ఈ సమయంలో రుతు పవనాలు ముందే వర్షాలు మందుగా రావడంతో పాలు బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణిప్రభావంతో వర్షాలు కురిసాయి..దీంతో రైతుల కళ్లల్లో కాంతులు కనిపించాయి.. కానీ నైరుతి రుతుపవనాలు ముందే వచ్చి అంతలోనే వెనక్కి తగ్గాయి..నైరుతి రుతుపవనాల రాక తర్వాత వచ్చిన వాతావరణం మార్పుతో వేడు గాల్పులతో ఈ మార్పు ఎమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. మే నెల26, 27 తేదీల్లో రాష్ట్రమంతా విస్తరించిన నైరుతి రుతుపవనాలు మే 29 తర్వాత కనిపించకుండా పోయాయి..కాగా మృగశిర కార్తె ప్రారంభం అయినప్పటికీ వానలు కురువక పోవడంతో ఈ సారి ఖరీఫ్ ఆలస్యమయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు"..

**కోసిగి, ప్రభాతవార్త :**

- ఊరించి మందగించిన నైరుతి..
- పది రోజుల మందే వచ్చి వెనక్కి తగ్గి..
- ఖరీఫ్ ఆలస్యమయ్యే అవకాశం..
- ప్రారంభమైన మృగశిర కార్తె..



ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ప్రవేశం ముందుగానే ఉంటాయని వాతావరణ శాఖ సూచనలు చేసింది..వాతావరణ శాఖ సూచనలు ప్రకారం మే నెల్లోరుతుపవనాలు కదలిక కనిపించనప్పటికీ ఆ తరువాత బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒక్కసారిగా రుతుపవనాల కదలికలో మందగమనం ఏర్పడింది.. దాదాపుగా నైరుతి రుతుపవనాలు వెనక్కి తగ్గడంతో ఎండలు దంచి కొడుతున్నాయి.. ఈ రుతుపవనాలు వేగంగా ముందుకు కదిలేందుకు వాతావరణ పరిస్థితులు కనిపించడం లేదు..ఇక జూన్ నెల ప్రారంభం నుండి వర్షాలు విస్తారంగా పడాల్సి ఉంది.. వర్షాలు పడాల్సిన సమయంలో వారం రోజులుగా ఎండలు పెరగడంతో పాటు ఉక్కపోత వాతావరణంతో ప్రజలు అల్లాడుతున్నారు..

**సాగులోనూ మందగమనం:**
రుతుపవనాలలో ఏర్పడిన మందగమనం లాగే ఖరీఫ్ సాగులో మందగమనం ఏర్పడిందని చెప్పవచ్చు..ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 4 లక్షలఎకరాల్లో ఖరీఫ్ సాగు చేపట్టాల్సి ఉంది.. కానీ ఇంత వరకు నాట్లు పడలేదన్నట్లు కనిపిస్తోంది..అయితే తొలకరి వర్షాలు పడిన సమయంలో రైతన్న ఆశతో అక్కడక్కడ దుక్కు దున్ని నారుమడి వేసిన నారుమడులు భానుడి సెగకు అవి కాస్తా పైకి రావడం లేదు.. అంతేకాక బోరులపై వేసిన నారుమడులతో ముందుకు సాగడానికి రైతు ఆసక్తి చూపడం లేదు.. ఇటువంటి వేడి వాతావరణంలో నారు వేస్తే మొలక దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు సంకోచిస్తునా న్నరు..మే నెలలో సుమారు 200 మి.మిలకు పైగానే వర్షపాతం నమోదైంది..ఇలా మే నెలలో ఇంత వర్షపాతం నమోదు కావడం దాదాపు 1990 తరువాత ఇదే ప్రథమం అని అధికారులు చెబుతునా న్నరు.. ఈ నేపథ్యంలోనే నైరుతి రుతుపవనాలు పలకరించాయని భావించారు.. కానీ రెండు రోజుల్లోనే అంచనాలకు భిన న్నంగా వాతావరణంలో మార్పు వచ్చింది.. మళ్లీ ఎండలు పెరిగాయి.. భారీగా వర్షాలు కురిసిన నేలలోకి 6.12 అంగుళాల పరిధిలోపూర్తిస్థాయి తేమ ఉంటేనే విత్తనాలు చల్లుతామని రైతులు చెబుతున్నారు.. అయితే ఇప్పటికే మే నెలలో కురిసిన వర్షాలతో తొలకరి పంటల సాగుకుఅవకాశం ఉన్నా మళ్లీ ఎండలు పెరగడంతో రైతులు వెనుకంజ వేస్తున్నారు..ప్రధానంగా కంది, పత్తి, పంటల సాగుకు రైతులు సమా యత్తం అవుతున్నట్లుతెలుస్తోంది.. అయితే మరో 5 రోజుల్లోప్లు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ

## భూమా అభిమాని మృతికి ఎంఎల్ఏ అఖిలప్రియ సంతాపం

**దొర్నిపాడు, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**
మండలంలోని డబ్ల్యు. కొత్తపల్లె గ్రామానికి చెందిన భూమా కుటుంబఅభిమాని పురుషోత్తం రెడ్డి (భీముడు) అదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందరి ్శంచి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబీకులతో మాట్లాడుతూ భూమాకు టుంబం, టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అఖిలప్రియ భరోసా ఇచ్చారు.



# యోగాతో ఆరోగ్యం..!

**: 2047 నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం**
**: కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్**



**కర్నూలు, జూన్ 08, ప్రభాత వార్త :**
2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తెలిపారు. ఆదివారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు..యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.. ఈ సందర్భంగా కర్నూలు ఆర్డీఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు.. అందులో భాగంగానే యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. ఈరోజు ఇక్కడ నిర్వహించిన కార్యక్రమాన్ని చాలా విజయవంతం చేశారని ఇదే స్ఫూర్తితో జూన్ 21వ తేదీ నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ తిది సుధాకర్ రెడ్డి, సైనిక్ వెల్ఫేర్ అధికారి, కర్నూల్ మండల తహసీల్దార్ రమేష్, దిన్నెదేవరపాడు సర్పంచ్ మాధవస్వామి తాండ్రపాడు సర్పంచ్ జయన్న, టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తమ్ రెడ్డి, యోగా అసోసియేషన్ కార్యదర్శిఅవినాష్, యోగ శిక్షకులు, ప్రజలు పాల్గొన్నారు..





## అభివృద్ధికి చిరునామా.. కూటమి ప్రభుత్వం

- వైకాపా నిర్లక్ష్యం వల్లే రాష్ట్రం సర్వనాశనం
- పరిశ్రమలు రాకపోగా ఉన్నవి పారిపోయాయి
- వెన్నుపోటుకు వైకాపానే కేరాఫ్ అడ్రస్



**నంద్యాల, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**
రాష్ట్రంలో అంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే అది ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిరునామాగా మారిందని రాష్ట్రరోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి అన్నారు. ఆదివారం కోవెలకుంట్ల పట్టణశివార్లలో కుందూనది వంతెన వద్ద 691.80కోట్ల నిధులతో నంద్యాల నుంచి నొస్సం వరకు నిర్మించనున్న ఎన్‌హెచ్ 167కె రోడ్డుకు భూమిపూజ చేశారు. అంతకు మునుపు ఆయన రాక సందర్భంగా ఆర్అండ్‌బి అధికారులు భారీ ఏర్పాట్లతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన వేదపండితుల ఆశీర్వాదం మధ్య కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన రూ. 691.80కోట్ల నిధులతో 62.01కిలోమీటర్ల పొడవునా నిర్మించనున్న జాతీయరహదారి పేవ్డ్ సోల్డర్లతో కూడిన రెండువరుసల రహదారి విస్తరణ పనులను ప్రారంభించారు. ఇందులో భూసేకరణకు రూ.115కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 173 ఎకరాల ప్రభుత్వ భూమిని , 313 ఎకరాల ప్రైవేటుభూమిని సేకరిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నంద్యాల జిల్లాలో ఆరుమండలాలు, 22 గ్రామాలు, కడప జిల్లాలో ఒక మండలం, రెండు గ్రామాల ద్వారా జాతీయరహదారి నిర్మాణం జరుగబోతుంది. ఈ ప్రాజెక్టులో ప్రధానంగా కానాల, గోస్పాడు, జోలదరాశి, కోవెలకుంట్ల, నొస న్ం గ్రామాలకు బైపాస్ రహదారిని నిర్మించనున్నారు. ఇందులో ఒక ఆర్‌ఒబి, రెండు పెద్దవంతెనలు, 13చిన్నవంతెనలు, 143కల్వర్టులు నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మించడం వల్ల నంద్యాల, కడప జిల్లా వాసులకు హైదరాబాద్‌కు ప్రయాణించడానికి 70కిలో మీటర్లదూరం ఆదా అవుతుంది. ఈ రహదారిని అభివృద్ది పరచడం ద్వారా కడప, నంద్యాల జిల్లాల ప్రజలకు జీవనాధారం మెరుగుపడుతంది. ఈ సం దర్భంగా మంత్రి బిసి మాట్లాడుతూ గత వైకాపా పాలనలో నిర్లక్ష్యం చేయడం వల్లే రోడ్లు, ఇతర అభివృద్ధిపథకాలు డెడ్‌సో ్టరేజికి వెళ్లాయని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రప్రభుత్వం సహకారం, కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ చొరవతో ఎపిలో రూ.1080కోట్లతో ఆర్అండ్‌బి రోడ్లకు మరమ్మత్తులు చేయించామన్నారు. ఐదు సంవత్సరాల పాటు ఎన్‌హెచ్‌ఎ, ఇతర రోడ్లు గుంతలమయంగా ఉండేవన్నారు. వీటిని చూడలేక ముఖ్యమంత్రి చంద్రబాబు, నితిన్‌గడ్కరేతో చర్చించి జాతీయరహదారులు, ఇతరరోడ్లను మరమ్మత్తులు చేయించారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామా ఒక కూటమి ప్రభుత్వమే అని కితాబునిచ్చారు. ఇటీవల వైకాపా నాయకులు వెన్నుపోటు అనే కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సిగ్గుచేటన్నారు. వెన్నుపోటు పొడిచింది వైకాపానే అని, వెన్నుపోటుకు కేర్ ఆఫ్ అడ్రస్ వైకాపానే అని అన్నారు. కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఇలాంటి చిల్లర వ్యవహారాలు చేస్తున్నారని విమర్శించారు. రాజధాని అమరావతిని వేశ్యలరాజధానిగా వర్ణించం రా ష్ట్రంలో అక్కాచెల్లెమ్మలను అవమానపరిచనట్లేనని, అందుకు బేషరతుగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండు చేశారు. తాము అధికారంలోనికి వచ్చిన వెంటనే అబివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో చూస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పోలవరం, ఇతర పనులను పూర్తిచేస్తామన్నారు. మళ్లీ వైకాపా అధికారంలోనికి వస్తుందని వైకాపా నాయకులు కలలు కంటున్నారని, వారి కలలు కలగానే మిగులు తాయన్నారు. ప్రజలకు వైకాపా చేసిన మోసాలను గుర్తించి ఓటు అనే పోటుతో 11సీట్లకు దించారని ఆయన అన్నారు. జూన్‌లో పాఠశాలలు పునఃప్రారంభం అయిన వెంటనే తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ, ఆగస్టు 15న ఉచితబస్సు సౌకర్య ం తప్పక అమలు చేస్తామన్నారు. ఈ జాతీయరహదారి నిర్మాణాన్ని 24నెలల్లో పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎస్‌ఏ. గఫూర్, కాశిరెడ్డిమల్లికార్జునరెడ్డి, పొట్టిపాడుసుబ్బారెడ్డి, పెనుగొండరాజశేఖర్, గడ్డం ఆర్జున్‌రెడ్డి, ధనుంజయయాదవ్, పెద ్దకొప్పెర్ల సర్పంచ్ వెంకటేశ్వం ెరెడ్డి, ఆర్ అండ్‌బి ఎస్ఇ, డిఇ, ఎఇలు పాల్గొన్నారు.



# సమస్యల జోన్..జూన్..!

- భారాల మాసం..జూన్ మాసం..
- జూన్ అంటేనే మధ్యతరగతికి భయం..భయం..
- పిల్లల స్కూళ్ల ఫీజుల భయం..
- రైతులకు సాగు చేయడానికి పెట్టుబడి భయం..
- ఎట్టికేలకు జూన్ నెలంటేనే అందరికి భయం..



"సంవత్సరంలో జూన్ నెలంటేనే మధ్య తరగతి వారికి కాస్తా భయం అంటుకుంటుంది.. అంతేకాక ఈ జూన్ నెలలోనే నైరుతి రుతుపవనాలు వస్తాయి కాబట్టి రైతులు తమ పొలాలను సాగు చేసుకునేందుకు అనువైన సమయం జూన్ మాసం కావున సాగుకు అవసరమైన పెట్టుబడులు పెట్టేందుకు రైతులు ఇబ్బందుల పడే మాసం జూన్ మాసం.. ఈ జూన్ నెలను భారాల మాసంగా కూడా పిలుస్తారు..విద్యార్థుల తల్లిదండ్రులకు జూన్ ఫీవర్ మరింతఎక్కువగానే ఉంటుంది.. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకేసారి వస్తాయి..ఇక ఖరీఫ్ సీజన్ కూడా ఈ నెల నుంచేప్రారంభం అవుతుంది.. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభిస్తారు.. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతులువెతుకులాట ప్రారంభమవుతుంది.. ఓవైపు విద్యా సంవత్సరం.. మరోవైపు ఖరీఫ్ సీజన్ ఒకేసారి ప్రారంభం కావడంతో అన్ని కుటుంబాలపై ఏదోఒక రూపంలో జూన్ భారం పడుతోంది"..



**కోసిగి, జూన్ 8, ప్రభాతవార్త :**
అన్నదాతకు పెట్టుబడులు వ్యవసాయానికి సంబందించి జూన్ నెల రైతులను కలవరపెడుతుంది.. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రారంభం అవుతుంది.. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి.. ఇప్పటికే ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా..

• వివరాలు 2లో

## శ్రీశైలదేవస్థానంకు నూతన వాహనాలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానంకు ఆదివారంనాడు కెనార బ్యాంకు వారు బెలెరో మ్యాక్స్ ఒకటి, బోలెరో కంపేర్ ఒకటి రెండు వాహనాలను విరాళంగా అందజేసారు. ఈ మేరకు శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావుకు ఆ బ్యాంకు కర్నూల్ ప్రాంతీయ కార్యలయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్ వాహనములను వాటికి సంబందించిన పత్రాలు అందజేయడం జరిగింది. తదుపరి రెండు వాహనాలకు అలయ గంగధర మండపం వద్ద శాస్త్రోక్తంగా ఈఓ శ్రీనివాసరావు పూజాదికాలు చేయడం జరిగింది. ఈ రెండు వాహనాల విలువ సుమారు రూ. 21.56 లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. ఈ కార్యక్రంలో పర్యవేక్షకులు నాగేశ్వరరావు, కెనర బ్యాంకు మేనేజర్ వెంకటేష్‌గౌడ్, కెనర బ్యాంకు స్థానిక బ్రాంచ్ మేనేజర్ హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల జోన్..జూన్..!

కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగ్నం అయ్యారు.. సిబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబందించి రిజిస్ట్రేషన్ పనులు ఇప్పటికే మొదలుఅయ్యాయి.. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాకా నష్టాలను చవిచూసారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరానికి రూ.30 వేల వరకు పెట్టుబడులు ఖర్చు చేయాల్సి ఉంది.. దీంతో పంటల సాగు కోసం రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకున్నాయి.

**తల్లికి వందనం..అన్నదాత సుఖీభవపై ఆశలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందించలేదు.. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం పైకంఇస్తామంటూ కూటమి ప్రభుత్వం నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు.. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12వ తేదిన తల్లుల ఖాతాల్లోఈ నగదు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు.. దాని కోసం చాలామంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు.. ఇక అన్నదాతసుఖీభవ అమలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు..కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రైతుకు ఎలాంటి సాయం అందలేదు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖరీఫ్ పెట్టుబడి రాయితీ కింద ఎకరానికి రూ.20వేలు సాయం అందించి పంట సాగును ప్రోత్సాహించాలని రైతులు కోరుతునాన్నరు..

**స్కూల్ ఫీజుల పరేషాన్**

వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకున్నాయి..ఇక మూడు రోజుల్లో బడులు పున: ప్రారంభం అవుతున్నాయి.. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలలుతెరిచారు.. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు.. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లు మీదఫోన్లు చేస్తున్నారు.. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు.. కొత్త ఏడాది పిల్లలన్ని పాఠశాలలకు పంపాలంటేఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రైవేట్ పాఠశాల అయితే రూ.40వేలు, కార్పొరేట్ పాఠశాల అయితే రూ. లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది.. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేయికి పైగానే ప్రైవేట్ పాఠశాలలు, 500వరకు కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి.. ఈ పాఠశాలల్లో సుమారు 1.50లక్షల మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు.. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ నోట్ల కట్టలతోనే పాఠశాలలకు వెళ్లాలి.. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి.. విద్యార్థి తరగతి పెరిగే కొద్ది ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది.. ఇక హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇలా అనిన్నంటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది.. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ప్రస్తుతం కొంత ఫీజుకట్టి, పుస్తకాలు, యూనిఫామ్ తీసుకోవాలంటే రూ.70వేలు నుంచి లక్ష వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.. ఇక ఇంటర్, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకుఅయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్ ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది.. టెక్నో, సీబ్యాచ్, నీట్, ఎంసెట్, జేఈఈ, జేఈఈ అడ్వాన్సు తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.. డబ్బున్న వారికిఇది పెద్ద సమస్య కాకునన్నా సామాన్యులు, చిరు ఉద్యోగులకు పెనుభారంగానే ఉంటోంది.. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి..

**నోట్ల కట్టలతో విద్యాలయాలకు**

ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయాలకు వెళ్లేవారు..కానీ కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో తల్లిదండ్రులు నోట్ల కట్టలతో అక్కడికివెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి.. గడిచిన పదేళ్ల కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లగా ఫీజులు పెరిగాయి.. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజుల మాట వినిపిస్తోంది.. అది కూడా ఎల్‌కేజీ, యూకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు.. తమపిల్లలు తామలా కాకుండా మంచిగా జీవితంలో స్థిర పడాలన్న ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రైవేట్, కార్పొరేట్‌పాఠశాలలకు దారబోస్తునాన్నరు.. అందుకే సమస్యల జోన్‌గా జూన్ నెలను చూస్తునాన్నరు..అంతేకాక భారాల మాసం జూన్ అంటూ నిట్టూర్పిడిస్తునాన్నరు..

## వైసీపీ వెన్నుపోటు పొడిచింది కాబట్టి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు




**అవుకు రూరల్, జూన్ 8, ప్రభాతవార్తః**

వైసీపీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారు కాబట్టి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు రాష్ట్ర ప్రజలని అవుకు టిడిపి మండల అధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి అన్నారు. అనంతరం విలేఖరుల మాట్లాడుతూ సాక్షిమీడియాలో డిబెట్ అమరావతి మహిళా రైతులపై అసభ్యకరంగా మాట్లాడుతుంటే సీనియర్ విలేఖరి కొమ్మనేని శ్రీనివాస్ ప్రొత్సహించడం ఏమిటని ఆయన అగ్రహాం వ్యక్తంచేశారు. ఇలాంటి సాక్షిమీడియాలో మహిళలపై తప్పుడు అసభ్యకరంగా మాట్లాడడంపై సహించబోమని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన మండిపడ్డారు. ఈకార్య క్రమంలో కాశిరెడ్డి మల్లిఖార్జురెడ్డి, వంగల పరమేశ్వర్‌రెడ్డి అరుణ్‌నాయక్, తిక్కన్న తదితదితరులు పాల్గొన్నారు.

## సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి



**కర్నూలు విద్య, జూన్ 8, ప్రభాతవార్తః**

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయన్నిముట్టిడి చేయడం జరిగింది. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నేడు కర్నూలు కల్టెరేట్ కార్యాలయంలో ఉన్నతవిద్యాధికారి కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు అప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు, మరియు అప్పాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణపాల్గొన్నారు. ఐక్యవేదిక జిల్లా కన్వీనర్లు సేవా లాల్ నాయక్ ఇస్మాయిల్‌లు అధ్యక్షత వహించారు. అప్టా ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు మాట్లాడుతూ 8సంవత్సరాలు పూర్తిచేసిన సెకండరీ గ్రేడ్ టీచర్ ప్రాధాన్యత క్రమంలో సుమారుగా 3500 ఖాళీలు అప్సన్‌గా ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాపై పూర్తిగా అవగాహన ఉన్నవారే అప్షన్ ఇవ్వగలరు లేక పోతే ఇవ్వలేరు. అపాస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సత్యనారయణ మాట్లాడుతూ ఉమ్మడిజిల్లాలో మహిళా సెకండరీ గ్రేడ్ టీచర్లకు వెబ్ అప్సన్ అనేది ఒకరోజులో కష్టం పొరపాటు జరిగితే రెండు సంవత్సరాలు పాటు కష్టాలు అనుభవించాల్సి ఉంటుందన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి అంతవరకు ఈ ఉద్యమం అగదని చెప్పారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ నుండి రవికుమార్, నవీన్‌పాటిల్, యెహోషువ, సుధాకర్, ప్రసాద్, రామకృష్ణ,హేమంత్‌కుమార్, ఎస్టీయు నుండి గోకారి, జనార్ధన్, సుంకన్న, వీరచంద్రయాదవ్, పిఆర్టీయు నుండి కృష్ణారెడ్డి, ధనుంజయ, రవిప్రకాష్, రామ పక్కీర్‌రెడ్డి, సయ్యద్ చాంద్, భాస్కర్, ఏపీటిఎఫ్-2057 నుండి కెవి శివయ్య, పరుశురాం,మధు, ఏపీటిఎఫ్-1937 నుండి మరియానందం, రామకృష్ణా, సాంబశివుడు, నగిరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటిసి ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డిపై చీటింగ్ కేసు నమోదు

**కొలిమిగుండ్ల, జూన్ 8, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాంద్రిపల్లె గ్రామానికి చెందిన తలారి చెక్కా వెంకటరాముడు అను వ్యక్తితో కొలిమిగుండ్ల మండలం నాయినిపల్లి గ్రామస్థుడు మరియు కాంట్రాక్టర్ అయిన ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి రాంకో సిమెంట్ ప్యాక్టరీకి సంబంధించి నాయినిపల్లె వద్ద మొదలుపెట్టిన క్వారీ నుండి రాంకో సిమెంట్ ప్యాక్టరీకి రాళ్లు మట్టి తొలడానికి ఒప్పందం చేసుకోనగా ఫిర్యాధియి తలారి చెక్కా వెంకటరాముడు తన టిప్పర్లను 25-05-2023 31-11-2023వ తేది వరకు టిప్పర్లతో తోలగా రూ.17,46,000లు బాడుగ అయింది. సదరుబాడుగ ఇవ్వమని కాంట్రాక్టర్‌అయిన ఎర్రబోతుల ఉయద్‌భాస్కర్‌రెడ్డిని ఎన్నిమార్లు అడిగినప్పటికి కాలం వెల్లబుచ్చుతూ డబ్బులు చెల్లించకుండా నాకు నమ్మకదోహ్రం చేశాడని చివరికి ఇలా డబ్బులు పదే పదే అడిగితే నీ అంతుచూస్తానని నీవు ఏమి చేసుకుంటామో చేసుకోని అని నువ్వు నన్ను ఏమిచేయలేవని బెదిరించినారని ఆదివారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చి తలారి చెక్కా వెంకటరాముడు ఫిర్యాదు మేరకు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డిపై చిటింగ్ కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## పెద్దమ్మదేవర సందర్భంగా డబ్ల్యు.గోవిందన్నెలోభారీ బందోస్తు



**దొర్నిపాడు, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:**

మండలంలోని డబ్ల్యు.గోవిందిన్నెలో ఈనెల 8నుంచి 10వరకు జరుగనున్న మూలపెద్దమ్మ దేవరను పురస్కరించుకుని జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా అదేశాలమేరకు ముందు జాగ్రత్త చర్యగా గట్టిపోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు. దేవర సందర్భంగా జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ గట్టిపోలీసుబందోస్తు నిర్వహస్తున్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉండేలా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ స్థలాల కేటాయింపు, నేరాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. డిఎస్‌పి ప్రమోద్ డ్రోన్ ద్వారా ఆలయపరిసరాలను పర్యవేక్షించారు. డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతాచర్యలు తీసుకోవడంతో పటిష్ట బందోబస్తును ఏర్పాటుచేశారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త:**

లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**కర్నూల్ హాస్పిటల్, జూన్ 7, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీకి చెందిన తెలుగు మహిళ కమిటి అధ్యక్షులు అయిన మేము అనగా 1) షేక్ ముంతాజ్ 2) మారుతి శర్మ 3) రాజ్యలక్ష్మి తెలియచేయునది ఏమనగా గత 4రోజుల క్రితం జరిగినది సాక్షి డిబేట్లో అదే పత్రికకు చెందిన ఇద్దరు జర్నలిస్ట్ అయిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు అనబడే ఇద్దరు వ్యక్తులు మహిళలను కించపరిచే విధంగా అమరావతి వేశ్యల రాజధాని అని మాట్లాడడం జరిగింది దీనికి ఆ యాంకర్ కూడా ఒక నవ్వు నవ్వారు ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు గారు మహిళలను గౌరవించే సాంప్రదాయం లో ఉన్న వ్యక్తి ఆయన అమరావతి దేవతల రాజధాని అని కొని ఆడితే వీరు ఇలా మహిళల పట్ల అసభ్యంగా అసహనంగా కించపరిచే విధంగా మాట్లాడడం చాలా బాధాకరంగా ఉన్నది. ఇలాంటి వ్యక్తిత్వం లేని ట్రి.శ పార్టీలు ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తుందో అనేది అందరికీ తెలుస్తుంది ఈ సభ్య సమాజం లో ఇలా మాట్లాడినందుకు గాను మా మహిళల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడినందుకు కాను మమ్మల్ని మహిళలని ఆత్మ శోభకి గురి చేసినందుకు గాను వారి పైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించగలరని వేడుకుంటున్నాను సరైన చర్యలు తీసుకోగలరని కర్నూలు జిల్లా మరియు నియోజకవర్గం తరపునుండి మీకు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది దయచేసి తగు న్యాయం చేయగలరని మేము కోరుచున్నాము.

## విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే తత్వం ఆ ఉపాధ్యాయుడిది-హెల్పింగ్‌హ్యాండ్స్



**వెల్దుర్తి, జూన్8, ప్రభాతవార్త:**

విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే తత్వం, గొప్పతనం ఎస్.బోయినపల్లి హైస్కూల్‌లో విద్యాబుద్దులు నేర్పుతూ ఇటీవల పదోన్నతిపై బదిలీ అయిన హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్‌కు దక్కుతుందని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు. స్థానిక సొసైటీ కారా ్యలయంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ తుగ్గలి మండలం రామలింగాయపల్లి హైస్కూల్ హెచ్‌ఎంగా ఇటీవల జిల్లావిద్యాశాఖాధికారులు పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. విద్యాసంవత్సరం ముగింపుకు ముందు హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్ ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారాలోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును దక్కించుకున్నారన్నారు. సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తూ, రక్తదానం చేస్తూ, విద్యార్థులతో స్నేహపూర్వకంగా పలకరిస్తూ వారిని మంచి మార్గంలో నడిచే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. గ్రంథాలయం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేశారన్నారు. విద్యార్థులతో గురూజీ అని పిలిపించుకున్నారన్నారు.

## గోసంరక్షణ, అన్నదాన ప్రసాద వితరణ విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త:**



శ్రీశైలదేవస్థానం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి విరాళంగా హైదరబాద్ వాస్తవ్యులు టి. మహేష్ రెడ్డి అనుదాత గోసంరక్షణ నిధికి ఆదివారం నాడు రూ. 1,00,116/- లను, మరియు అన్నదాన ప్రసాద వితరణకు బెంగుళూరు వాస్తవ్యులు యం.మల్లికార్జున అను దాత రూ.1,00,116,/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమ బిందుకు విరాళమును అందజేసారు. కాగా విరాళలు అందజేసిన ఇరువుఉ దాతలకు దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి విరాళపు రశీదు, ధృవపత్రం, లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## బాలాంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పూజాకార్యక్రమాలు

**- ఆలయ నిర్మాణ దాత,మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి కుటుంబసమేతంగా పూజాకార్యక్రమాల నిర్వహణ..**



**వెల్దుర్తి, జూన్8, ప్రభాతవార్త:**

వెల్దుర్తి పట్టణంలోని 1వ వార్డులో శ్రీ బాలాంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పూజాకార్యక్రమాలు ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ ఆలయ నిర్మాణ దాత, గ్రామపెద్దలు, మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి కుటుంబసమేతంగా హాజరై పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంకాలం దాకా పూజలు చేశారు. మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి ఆలయ నిర్మాణానికి తన స్వంత నిధులు రూ.31లక్షలు నగదును విరాళంగా అందించారు. పలుగుపార చేతపట్టుకొని ఆయన ఆలయ నిర్మాణపనులను ప్రారంభించారు. త్వరలోనే ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ యల్లనాగిరెడ్డి, బొమ్మన శ్రీధర్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, రామాంజనేయులు, చాటకొండ రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానపీఠంలో అనాధబాలుర చేరిక




**కర్నూలు విద్య, జూన్ 8, ప్రభాతవార్తః**

కర్నూలు నగర శివారులోని జి పుల్లారెడ్డి నగర్‌లోని విజ్ఞానపీఠం అనాధశరణాలయంలో ఈకొత్త సంవత్సరంలో ఆదివారం ఉదయం నూతన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. తల్లిదండ్రులులేని నిరాశ్రయులను, బీద బాలుర కోసం గత 50 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న విజ్ఞానపీఠంలో కొత్తగా 40 మంది బాలురు చేరారు. తల్లి తండ్రిలేని బీద బాలుల కోసం కీ.శే.జి పుల్లారెడ్డి దానం చేసిన స్థలంలో విశ్వహిందూ పరిషత్ విజ్ఞానపీఠం అనాధశరణాలయాన్నిదాతల సహకారంతో ఈసేవా కార్యక్రమం గత ఐదు శతాబ్దాలుగా నిర్వహించబడుతుందని శ్రీ సి మాణిక్యరెడ్డి తెలిపారు. ఈఅనాధశరణాలయంతో పాటు ఎయిడెడ్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలు కూడ నడపబడుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీచంద్రమోహన్, శ్రీరామగోవిందప్ప, శ్రీరణదీర్‌రెడ్డి, సుదర్శన్‌రావు, స్వర్ణలత, రామిరెడ్డి, వంశీరాఘవ శ్రీనివసులు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోడుమూరులో జాబ్ మేళా

**కోడుమూరు, జూన్ 8, ప్రభాతవార్త ః**

స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలల్లో సోమవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కిల్ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్, కళాశాల కరస్పాండెంట్ గోట్ల శేఖర్, ప్రిన్సిపాల్ విజయకుమార్లు తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి బ్లూస్టార్, డాకిన్, కెఎల్ గ్రూప్, ఎస్‌బిఐ కార్డ్సు, క్రెడిట్ యాసెస్, సన్ కిషన్ అగ్రికల్చర్, శ్రీ రామ ఫైనాన్స్, యంగ్ ఇండియా, అపోలో ఫార్మసి, పుశకల్ ఆగ్రోటెక్ లిమిటెడ్‌తో పాటు తదితర కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతి, యువకులు వారి చదివిన విద్యార్హత కోర్సులకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్లును తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలిగిన నిరుద్యోగ యువకులు 10.00 గంటలకు రావాల్సి ఉంటుందని సూచించారు.

## కోలుకోలేక వ్యక్తి మృతి

**బేతంచెర్ల, జూన్ 8, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు (32) అనే వ్యక్తి కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. వివరాల మేరకు ఇంట్లో ఏవరు లేని సమయంలో ఈనెల 7న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇది గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కోలుకోలేక ఆదివారం మృతిచెందాడు. మృతునికి భార్య సుధ, ఇద్దరు కుమారులున్నారు. అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

# కేంద్రంలో ఉన్న వారికే ఊడిగం చేసేందుకే వందేభారత్ రైళ్లు

**కల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త:**
కేంద్రంలో ఉన్న బిజెపి వారికి ఊడిగం చేసేందుకు వందేభారత్ రైళ్లను నడుపుతున్నారని సిపిఐ జిల్లా నాయకులు కె.జగన్నాథం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావులు విమర్శించారు. పేదవారికోసం నడిచే ప్యాసింజర్ రైళ్లను తిరిగి నడపాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగరసమితి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా వద్ద సంతకాలు చేపట్టింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు సిపిఐ జిల్లా నాయకులు కె.జగన్నాథం, సిపిఐ నగర సహాయకార్యదర్శి దంభోళం శ్రీనివాసరావులు మాట్లాడుతూ కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను, ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రైలుకట్ట ఫిట్‌మెంట్ సరిగా లేనందున ప్యాసింజర్ రైళ్లను, నూతన రైళ్లను నడపలేమని వాదిస్తూ, మరో వైపు ఈ రైలుమార్గాల్లో స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, వందేభారత్ రైళ్లను, రాజధానికి సూపర్‌ఫాస్ట్ రైళ్లను నడుపుతూ సాధారణ ప్రజానీకం అవ సరాలను విస్మరిస్తున్నారన్నారు.




వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో పూర్వ ఆంధ్ర రాజధాని కర్నూలు నుంచి విజయవాడకు, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా వెళ్లే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర భ్ంగా రద్దు చేసి నేటికి పునరుద్ధరించకపోవడంతో అన్నివర్గాల వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైల్వే జోన్‌విశాలో ఏర్పాటుకు ఇటీవల కేంద్రప్రభుత్వం అనుమతించగా రాష్ట్రప్రభుత్వం భూమిని కేటాయించినిప్పటికి రైల్వే జోన్ ప్రారంభం కాలేదని ఎంపి పట్ల కేంద్రం చూపుతున్న వివక్షతను ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలు ఆలోచిం చాలనా న్నరు. ఈనెల9న సిపిఐ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా చేసి రైల్వేశాఖ దృష్టికి ప్యాసింజర్ రైళ్లపునరుద్ధరణ, నూతన రైళ్ల నడపా లనే అంశాలను తీసుకువెళతామన్నారు. బెంగళూరు హుబ్లీ నుంచి పగటివేళలో విజయవాడకు నడిచే రైళ్లను పునరుద్ధరించడంతో పాటు కర్నూలు నుంచి అనంతపురం సత్యసాయి జిల్లా కేంద్రాలకు రాజధాని విజయవాడకు రోజు ట్రైన్ నడపాల న్నారు. కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు గతంలో నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునరుద్ధరించడంతో పాటు బెంగళూరు, హుబ్లీ నుంచి విజయవాడకు, ఉత్తరా ంధ్ర వ ఇశాఖకు పగటి పూట ప్రయాణించే ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ రైలు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ 23డిమాండ్లతో రైల్వే సమస్యలపై సిపిఐ ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తుందన్నారు. రైల్వేమంత్రిఇతో పాటు రైల్వే అధికారులు, ఉమ్మడి జిల్లాలోని ప్రజాప్రతినిదులు స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, బి.రాముడు, ప్రసాద్, వి.మహేష్‌బాబు, చాంద్‌బాష, బి.రాంప్రతాప్, నాగరాజు, గోపాల్, వలి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలు తక్షణమే అమలు చెయ్యాలి

: మాటలతో ప్రజలను మభ్యపెట్టవద్దండి



**క్రిష్ణగిరి, జూన్8, ప్రభాతవార్త:**
అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టి సూపర్‌సిక్స్ పథకాలను తక్షణమే అమలు చెయ్యాలని మాటలతో ప్రజలను మభ్యపెట్టవద్దని మండల వైసీపీ నేతలు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. ఆదివారం మండల పరిదిలోని ఆగవేళి గ్రామంలో పాత్రికేయుల సమావేశ ంలో మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు, పత్తికొండ మార్కెట్‌యార్డు వై.యస్.ఛైర్మన్ నగిరి మాధవరావులు మాట్లాడుతూ అధికారంలో ఉన్నటు టి.డి.పి పార్టి సూపర్‌సిక్స్ పథకాలను అమలు చెయ్యకుండా మాటలతో కాలయాపన చేస్తుందన్నారు. ప్రశ్నించిన ప్రతిపక్షపార్టి నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారు. మద్యం వలన గ్రామాల్లో అక్కాచెళ్ళుల్లు ఇబ్బందులుగురిఅగుచున్నారు. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మేనిపెస్టోలో చెప్పిన ప్రతి పథకంను అమలు చేశాడన్నారు. మీరు కూడ ఎన్నికల్లో చెప్పిన విధంగా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు అమకతాడు బాలమిన్నెల్లా, పోతుగల్లు రాములమ్మ, రామకృష్ణాపురం సుభా ష, టి.గోకులపాడు తిమ్మరాజు, ఎరుకలచెర్వు జీననాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం రిటైర ఉద్యోగు సమస్యలు పరిష్కారించాలి

**నందికొట్కూరు, జూన్ 8, ప్రభాతవార్త:**



సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలలో పనిచేస్తూ 2018 నుండి రిటైర్డ్ అయిన వారి సమస్యలను వెంటనే పరిష్కారించాలని రిటైర్ట్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కె.కామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గురుకుల పాఠశాలల్లో గత 35ఏళ్ళుగా పనిచేస్తూ పేద విద్యార్థుల భవిషత్తు కోసం వారిని తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేశామని, ప్రభుత్వం మిగితా శాఖల వారితో సమానంగా మాకు 62 సంవత్స రాలకు పదవి విరమణ అవకాశం ఇవ్వలేదని, అలాగే 2018 నుండి పదవి విరమణ చేసిన వారికి ఇంత వరకు రావలసిన బెనిఫిట్స్ జీతాలు మెడిక్ రియంబర్స్ మెంట్, డీఏ ఎన్‌క్యాస్మెంట్ తదితర బకాయిలు పెండింగ్‌ఓ పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు సంవత్స రాలుగా మా సమస్యలను పట్టించుకోక పోవడం దారుణమని, మిగితా శాఖల వారికి 1వ తేదీన జీతాలు వస్తున్నాయని, మాకు మాత్రం రావడంలేదని దీంతో మేము ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ట్రెజరర్ ఆర్.వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కావున కూటమి ప్రభుత్వం వెంటనే మా సమస్యలను పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు శ్రీనివాసరెడ్డి, తిరుపాలయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైళ్ళను పునర్దురించాలని సిపిఐ సంతకాల సేకరణ



**తుగ్గలి, జూన్ 8.ప్రభాతవార్త:**
కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్ళను వెంటనే పునరుద్ధరించాలని జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సిపిఐ నాయకులు ఆదివారం మండల పరిధిలోని పెండెకల్లు ఆర్‌ఎస్ గ్రామంలో ప్రజల ద్వారా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు రైళ్ళు రద్దు కావడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కేంద్రానికి వెళ్ళాలంటే దూర ప్రాంతాలలైన పత్తికొండ, డోను, ఆలూరు నియోజకవర్గంలోని చానాల గ్రామాల ప్రజలు పెండేకల్ రైల్వే స్టేషన్ జంక్షన్ రైలుకు వెళ్తారని దీనితో ఆటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు. పేదలు జిల్లా కేంద్రంలో వైద్యం కోసం వెళ్ళేవారు, విద్యార్థులు పాఠశాలకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే రద్దు అయిన రైళ్ళను వెంటనే నడపాలని లేని పక్షంలో ప్రజలతో కిలిసి ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐశాఖ కార్యదర్శి సూరారెడ్డి, వెంకటేశ్వర్లు, మద్దిఏటి, బాబుపీరా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వై.సి.పి.నేత సురేంద్రనాథ్‌రెడ్డి మృతి

**తుగ్గలి, జూన్ 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామ పంచాయితీ సర్పంచ్ కె.ప్రభాకర్‌రెడ్డి కుమారుడు వైయస్సార్‌సిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు కె.సురేంద్రనాథ్‌రెడ్డి(55) ఆదివారం ఉదయం అకస్మికంగా మతి చెందాడు. ఇటీవలే ఆయన హైదరాబాద్ కార్పోరేట్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. ఆరోగ్య పరీక్ష నిమిత్తం హైదరాబాద్‌కు వెళుతుండగా జడ్చర్ల వద్ద మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుని సోదరుడు అమెరికాలో ఉండడంతో ఆయన వచ్చిన అనంతరం ఉప్పర్లపల్లిలో అంత్యక్రియలు జరుగుతాయని వారు తెలిపారు.



## తహశిల్దార్ బదిలీని ఆపాలి

– వామపక్ష పార్టీ నాయకుల డిమాండ్



**మంత్రాలయం, జూన్ 8, ప్రభాతవార్త:**
మంత్రాలయం మండల తహశిల్దార్ సల్కాపురం రవి బదిలీని ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆపాలని వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ నాయకులు జయరాజు, భాస్కర్‌యాదవ్‌లు ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో మంత్రాలయం మండల తహశిల్దార్‌లుగా అనేకమంది తహశిల్దార్‌లు సేవలు అందించారన్నారు. అయితే ప్రస్తుత తహశిల్దార్ మాదిరి నీతి. నిజాయితీతో ఎవరుకూడా తమసేవలను అందించలేదన్నారు. మండలంలోని రైతుల వద్దనుండి కాని, తోటిఉద్యోగులతో కాని, ప్రజల వద్దనుండి కాని, రైతుల వద్దనుండి కాని ఏఒక్కరితో కూడా ఒక్కరూపాయి అవినీతి సొమ్ము ఆశించకుండా విధులు నిర్వహించిన ఘనత ప్రస్తుత తహశిల్దార్‌కే దక్కుతుందన్నారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించి అందరికి అందుబాటులో ఉంటూ నిమిషాల వ్యవధిలో సంతకాలు చేసి మండల ప్రజల మన్ననలు తహశిల్దార్ పొందారన్నారు. మండలానికి ఎవరు తహశిల్దార్‌లుగా వచ్చినా రాజకీయ తొత్తులుగా మారి తమజేబులను నింపుకోవడాని కేపని చేశారన్నారు. మండలంలో మూడు బలమైన రాజకీయ గ్రూపులు ఉండగా ఎవరికీ దాసోహం కాకుండా నిజాయితీగా. నిస్వార్థంగా సేవలు అందించారన్నారు. మండల తహశిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాంలోనే తన నిజాయితీనితహశిల్దార్ చాటుకున్నట్లు తెలిపారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాది కారులు మండల తహశిల్దార్ బదిలీని ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులుఅనిల్, అంజి, వీరేష్, సురేష్, ప్రాణేష్, చిన్న, రాజు, మోహన్, హనుమంతు, గోపి, మెహబూబ్‌భాష పాల్గొన్నారు.

## ఉత్తమ క్రీడాకారులకు బెల్టులు ప్రధానం

**కర్నూల్ హాస్పిటల్, జూన్ 7, ప్రభాతవార్త:**
యూనివర్సల్ బుడోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పెద్ద మార్కెట్లో ఉన్న ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బెల్ట్ టెస్ట్ పరీక్షలను క్రీడాకారులకు నిర్వహించారు. ఇందులో సుమారు 30 మంది క్రీడాకారులు ఈ పరీక్షల్లో పాల్గొనడం జరిగింది. వారి ప్రతిభను ఆధారంగా గ్రీన్, ఆరెంజ్, రెడ్ బెల్టులను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్ష గీత రెడీమేడ్ షో రూమ్ అధినేత గంగాధర్ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు బెల్టులను అందజేసి ప్రసంగించారు ఇలాంటి మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మ ధైర్యం దేహదారుఢ్యం పెంపొందించుకోవ డానికి దోహదపడతాయని ప్రతి ఒక్క చిన్నారి ఏదో ఒక క్రీడలో పాల్గొని ప్రతిభ కనపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తద్వారా భవిష్యత్తులో పై స్థాయి విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలకు ఇటువంటి సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి. శ్రీనివాసులు, యూనివర్సల్ బుడోకాన్ కరాటే వ్యవస్థాపకులు టి .శ్రీనివాసులు వివిధ క్లాసుల మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలను కించపరచడం దారుణం

**అలూరు, జూన్ 8, ప్రభాతవార్త:**
అనేక త్యాగాలు చేసి స్వచ్ఛంధంగా అమరావతి రాజధాని కోసం భూములను ఇచ్చిన మహిళా రైతులను కించపరచడం దారుణం అని ఇందుకు భాధ్యులైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆలూరు నియోజకవర్గం టిడిపి మహిళా నేత వైకుంఠం జ్యోతి డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు మహిళలను కించపరిస్తే సొంత పార్టీ వారు అయినా చర్యలు తప్పవని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో సార్లు నిరూపించాడని, ఇటీవలే టిడిపి కార్యకర్త మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ సతీమణిపై అనుచిత వ్యాఖ్యాలు చేసినందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశారని అది టిడిపి నిజాయితీ అని ఆమె తెలిపారు. అమరావతి మహిళా రైతులను అవమానించిన చానల్‌పై, డిబేటులో మాట్లాడిన వారిపై సి.ఎం.చంద్రబాబు, డిప్యూటి సి.ఎం.పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మహిళా చైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పంధించి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.



## జిల్లా మాదాసి కురువ సంఘం అధ్యక్షులుగా కె.మల్లికార్జున




**కల్లూరు, జూన్ 8, ప్రభాతవార్త:**
ఆదోని బీరప్పగుడినందు కర్నూలు మాదాసి కురుబ/కురువసంఘం ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఎపి స్టేట్ కురుబ/కురువ వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ చైర్మన్‌మాన్విదేవేంద్రప్ప ఆధ్వర్యంలో తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆదోని వెంకన్నపేటకు చెందిన కె.మల్లికార్జున, అసోసియేట్ అధ్యక్షులుగా ఎల్లార్తికి చెందిన కె.దర్గన్న, ప్రధానకార్యదర్శిగా కె.శివనారాయణ, జాయింటు సెక్రటరీలుగా కుంటనహాలుకు చెందిన శివరాం, పెద్దపాడుకు చెందిన చిన్నగిడ్డయ్య, వైస్‌ప్రెసిడెంట్‌గా పెద్దహరివాణంనకు చెందిన మెడికల్‌నాగరాజు, దిబ్బనకల్లుకు చెందిన లక్ష్మన్నలను ఎన్నుకున్నారు. సంఘాన్ని బలోపేతం చేసుకుని తద్వారా మండల కమిటీలను ఎన్నుకుని భవిష్యత్తులో జిల్లా బాడీని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవలసి ఉంటుందని మాన్విదేవేంద్రప్ప తెలిపారు. సంఘం నాయకులుగా ఎవరైతే నిజాయితీగా కులం కోసం కష్టపడతారో వారితో కొత్తసంఘాన్ని ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు.

## మహిళలను కించపరచిన వారిని కఠినంగా శిక్షించాలి



**మంత్రాలయం, జూన్ 8, ప్రభాతవార్త:**
ఏపి రాజధాని అమరావతి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మంత్రాలయం పట్టణ టిడిపి మహిళ నాయకురాళ్ళు పల్లవి, సరస్వతి, అంజలి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మహిళలను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మంత్రాలయం పోలీసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ అమరావతి మహిళలను వేశ్యలుగా మాట్లాడారని ఇంతకంటే దారుణం మరొకటి లేదన్నారు. మీఇంటిలో మహిళలను కూడా వేశ్యలుగా చూస్తారా అంటూ ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే రాజధాని అమరావతికి పెట్టుబడులు వస్తుంటే వీరిమాటల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలి స వస్తుందన్నారు. మహిళలను అవమానిస్తే ఏదోఒకరోజు వైసిపి పార్టీని మహిళలే భూస్థాపితం చేస్తారని విమర్శించారు. కావున ఇప్పటికైనా రాజధాని అమరావతిపై విషం చిమ్మడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, రాణెమ్మ, మల్లీశ్వరి టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వరదరాజులు, ఆర్‌కె.రాఘవేంద్ర, మాణిక్యం రాజు, గురురాజు, గుడిసె రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంశక్తితో ఎదగాలి



**చాగలమర్రి, జూన్ 8, ప్రభాతవార్త:**
యువత స్వయంశక్తితో ఎదగాలని టిడిపి రాష్ట్రమైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష సూచించారు. అదివారం ఆయన పెద్దమకానం కాలనీలోని వైయస్సార్ విగ్రహం ఎదురుగా అశ్రఫ్ ఎయిర్ కండిషన్ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ యువకులు స్వయశక్తితో ముందుకు సాగి ఉపాధిపొందుతూ ఇతరులకు ఉపాధికల్పించి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రభుత్వం తరపున వారికి అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తామన్నారు. అనంతరం యువకులు అన్సర్‌బాషకు పూలమాలలువేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమిహుసేన్‌వలి, అలంశగారి మౌలాలి, ముల్లాఅజిముద్దీన్, అజీమ్, బుగ్గగఫార్, కొలిమి అశ్రాఫ్, నాగూర్ మొహమ్మద్, మహమ్మద్ అశ్రఫష్, తదితరులు పాల్గొన్నారు.

## పూడికతో నిండిన మురికికాలువలు

-రోడ్డుపైకి చేరిన మురికినీరు



**చాగలమర్రి, జూన్ 8, ప్రభాతవార్త:**
మండలకే ంద్రమైన చాగలమర్రిలోని కోటగడ్డకాలనీలో సత్యమ్మదేవాలయ సమీపంలో మురికికాలువలు పూడికతో నిండిపోవడంతో మురికినీరు రోడ్డుమీద ప్రవహిస్తున్నది. దీంతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు వెడల్పునా మురికినీరు ప్రహహిస్తుండటంతో అక్కడ సంచరించే బాటసారులు, చుట్టుప్రక్కల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కాల్వలు పూడి మురికి రోడ్డుమీదకు ఐదురోజులుగా వస్తున్నా ఎవరు స్పందించలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులుస్పందించి రోడ్డుమీదికి మురికినీరు చేరకుండ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మా కాలనీని సందర్శించాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు



**కర్నూలు అర్బన్, జూన్ 8, ప్రభాతవార్తః**
కల్లూరు ఇండస్ట్రీయల్‌లో శ్రీగోడల హనుమంతరాయుడు దగ్గరనూతంగా గృహాలను కట్టుకున్న ప్రజలు అలాగే పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ గత15 సంవత్సరాల నుండి ఎలాంటి వసతులకు నోచుకోలేకపోతున్నామని కనీసం రోడ్లు, సౌకర్యం, నీటి సౌకర్యం, కాలువలు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని రాత్రుల పూట విషపురుగులతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు అవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో బయటకు వెళ్లలేక ఎంతో వ్యయ ప్రయాసాలకు పడుతూ జీవనం సాగిస్తున్నామని అలాగే తాగడానికిమంచి నీరుకూడ రావడం లేదని, నీళ్ళకోసం మూడు కిలోమీటర్ల వరకు వెళ్లాలి స ఉంటుందని పిల్లలు పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతున్నామని అవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు ఎన్నోసార్లు అదికారులకు విన్నవించినా అభివృద్ధికి నోచుకోవడం లేదని విసిగి అలసిపోయామంటూ అవేదనవ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాలనీవాసుల అవేదనను అర్థం చేసుకొని, రోడ్లు, లైట్లు, నీరు వసతులు కల్పించాలని అధికారులను కాలనీ వాసులు ోరుకుంటున్నారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

ADONI MUNICIPALITY
e-Procurement Short Tender Notice
Roc.No.12/2025-26-E1 Dated : 06-06-2025.
invites Tender Notice under BPS 2019 and LRS 2020 Funds
Down loading Start date and Time : 09.06.2025 @ 10.00 AM
Down loading End date and Time : 12.06.2025 @ 3.00 PM
For further details the tenderer may visit e-procurement platform on
www.tender.apeprocurement.gov.in.
or Cell No.98499 05859
Commissioner,
Adoni Municipality.

# టిడిపి కార్యకర్తలపై.. వైసీపీ నాయకుల దాడి..!

**: 15 మంది వైసీపీ నాయకులు ఇంటిపై దాడి చేయడంతో ముగ్గురుకు తీవ్ర గాయాలు**

**: కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**





**కర్నూలు, జూన్ 8, ప్రభాతవార్త :** టిడిపి నాయకులు రాజలింగం పై వైసీపీ నేతలు దాడి చేశారు. ఆదివారం సాయంత్రం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ శ్రీనివాస నగర్ లో టీడీపీ నాయకుల ఇంటిపై వెళ్లి 15 మంది వైసీపీ నాయకులు మూకుముడగా దాడి చేసి గాయపరిచారు. నిద్రలో ఉన్న రామలింగను అతని భార్య, సుభద్రను, కుమారుడు వెంకటరమణాను తీవ్రంగా గాయపరిచారు. వైసీపీకి చెందిన అబ్రహం, రాంబాబు గతంలో కూడా వీరిపై దాడి చేశారని బాధ్యతలు తెలిపారు. ఒకసారి గా 15 మంది ఇంటిపై దాడి చేయడం దారుణమన్నారు. గతంలో వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయిందని తెలిపారు. రాజలింగంకు ఏడున్నర లక్ష డబ్బులు ఇవ్వాలని ఆ విషయంలో గతంలో కూడా దాడి చేశారని తెలిపారు. ఎప్పుడు టిడిపికి మద్దతు ఇచ్చినందుకే తమపై దాడి చేస్తారన్నారు. స్థానికులు 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. బాధితులు కర్నూల్ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కర్నూలు నాలుగో పట్టణ ఎస్సై కిషోర్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వారి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.

# పెద్దకంబలూరులో హోరాహోరీగా బండలాగుడు పోటీలు



**రుద్రవరం, జూన్ 8, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పెద్దకంబలూరు గ్రామంలో పరిపేతురు సిఎస్ఐచర్చి 20వ వార్షికోత్సవం సందర్భంగా అదివారం హోరాహోరీగా వృషభరాజముల బండలాగుడు పోటీలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న సిఎస్ఐ చర్చి 20వ వార్షికోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పందెములు, వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. 12జతల వృషభరాజములు పోటీల్లో పాల్గొన్నాయి. గెలుపొందిన వృషభరాజములకు మొదటిబహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవబహుమతి రూ.20వేలు, నాలుగవ బహుమతి రూ.10వేలు, ఐదవబహుమతి రూ. 5వేలు, ఆరవ బహుమతి రూ.3వేలు వృషభరాజముల యజమానులకు నిర్వాహకులు అందజేశారు. అలాగే గాడిదలకు ఇసుకసంచి మోసే పందెం, యువకులకు ట్రాక్టర్ రివర్స్ పెందెం. బైక్స్లో పందెములు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చెక్కభజన, డ్రామా ఏర్పాటుచేశారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు భోజనవసతి కల్పించారు. వార్షికోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఎస్ఐ వరప్రసాద్ పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు.

## ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రి బిసిని

**: అహ్వానించిన నాగేశ్వరయాదవ్**



**నంద్యాల, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**
ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్గా ఎన్నికైన నాగేశ్వరరావు ఈనెల 15న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఆయన బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయనికి స్వయంగా చేరుకుని ఆహ్వానం పలికారు. మంత్రి నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. మంత్రిని నాగేశ్వరరావు శాలువతో సత్కరించారు. డిసిఎంఎస్చైర్మన్గా నాగేశ్వరరావు సమర్థవంతమైన సేవలు అందిస్తారని ఆందరు ఆశిస్తున్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక



**నంద్యాల, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**
ఈనెల 9న సోమవారం 9.30గంటలకు నంద్యాల కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంతో పాటు అన్ని మండలకేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ప్రజాఫిర్యాదు పరిష్కారవేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 9.30గంటలకు అధికారులంతా హాజరు కావాలని ఆమె ఆదేశించారు.


## వరుసగా అన్నదమ్ములు మృతి కన్నీరుమున్నిరైన కుటుంబ సభ్యులు

**బేతంచెర్ల, జూన్ 8, ప్రభాతవార్తః**
పట్టణంలోని ఎంపీడిఓ అఫీసు సమీపంలో ఉన్నటున్న అన్నదమ్ములు ఒకరి తరువాత ఒకరు మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరై విలపించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు కుమ్మరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు 7వతేది మృతిచెందగా అతని సోదరుడు చంద్రశేఖర్ (34) కర్నూలులో చికిత్సపొందుతూ ఆదివారం మృతిచెందినట్లు భార్య ఫిర్యాదు మేరకుకేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. చంద్రశేఖర్ మద్యంకు బానిస అయిన గత మూడు రోజుల క్రితం మద్యంలో పురుగుమందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. చికిత్సనిమిత్తం కర్నూలుకు తరలించగా చికిత్సపొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు భార్య ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. మృతునికి కుతూరు కుమారుడు ఉన్నారు. ఒకరి అంత్యక్రియలు ముగిసకముందే మరోకరు మృత్యువాతకు గురికావడం పట్ల కుటుంబ సభ్యుల్లో కాలనీవాసుల్లో తీవ్ర అవేదన వ్యక్తం అయింది. కుటుంబ సభ్యులుకన్నీరుమున్నిరై విలపించడం చూపరులకు కంటతడిపెట్టించింది.

## పగిలిపోయిన పైపులైను

**- వృధా అవుతున్న నీరు**

**చాగలమర్రి, జూన్ 8, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన చాగలమర్రి మార్కెట్ సమీపంలో శివాలయం వెనుక చాకలివీధిలో మంచినీటిపైపు లైను పగిలి నీరు వృధా అవుతున్నది. వారంరోజులుగా పైపు పగిలి నీరు వృధా అవుతున్నప్పటికి పట్టించుకునే వారు కరువయ్యారు. పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టి నీరు వృధాగా పోకుండ చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# అడ్వకేట్ గురురాజారావుపై.. దాడి

- పరామర్శించిన ఎంఎల్ఏ, ప్రదీప్‌రెడ్డి
- కేసు నమోదు చేసిన పోలీసులు
- నిందితులపై చర్యలు తప్పవన్న పోలీసులు



**మంత్రాలయం, జూన్ 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాలపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ గురురాజారావుపై కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం దాడికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ఓవ్యక్తి మృతిచెందడంతో మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి గురురాజారావు వెళ్ళాడు. అయితే మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, రంగస్వామి, నాగమల్లేష్ తదితర వ్యక్తులు గురురాజారావుపై స్కూటర్‌తో ఢీకొట్టి దాడిచేసినట్లు తెలిసింది. వ్యక్తులు గురురాజారావును పిడిగుద్దులు, రాళ్ళతో దాడిచేశారు. ఈ దాడిలో అడ్వకేట్ గురు రాజారావు తలకు, మొహానికి తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి గురురాజారావును ఫోన్‌లో పరామర్శించారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హుటాహుటిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి దాడిలో గాయపడ్డ గురురాజారావును పరామర్శించారు. వైద్యం నిమిత్తం ప్రత్యేక వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా గతనాలుగు రోజులక్రితం మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య ఇంటిలో రూ.1.65 లక్షలు విలువచేసే నకిలీ పత్తి విత్తనాలు విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమాచారాన్ని అడ్వకేట్ గురురాజారావే విజిలెన్స్ అధికారులకు అందించి పట్టించారనే అనుమానంతో లక్ష్మయ్య వర్గీయులు దాడిచేసినట్లు తెలిసింది. అయితే ఇరువర్గాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా పొలం తగాదాలు ఉనాయని, ఇరకువర్గాలపై వివిధ రకాల కేసులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఇరువర్గాల పోరులో భాగంగానే గురురాజారావుపై దాడి జరిగినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ దాడిచేసిన సంఘటనలో మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# వచ్చే నెల ఆఖరికి బయో మైనింగ్ పూర్తి చేయాలి..



**: నగరపాలక కమిషనర్ యస్. రవీంద్ర బాబు**

**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 9 ప్రభాతవార్త;**
ఆదివారంగార్గేయపురం డంప్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ వచ్చే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్. రవీంద్రబాబు ఆదేశించారు. ఆదివారం ఆయన డంప్ యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ గార్గేయపురం డంప్ యార్డులో కొన్నేళ్ళ క్రితం బయో మైనింగ్ ప్రక్రియను చేపట్టిందని, డంప్ యార్డులో 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు చెత్తా శుద్దీకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికి 43 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. మిగిలిన 22 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను వచ్చే నెల ఆఖరికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రామెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేస్తారని, ప్లాస్టిక్, ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. కాగా అంతకుముందు కమిషనర్.. ఏ.క్యాంపు, బళ్ళారి చౌరస్తా, యస్.ఏ.పి. క్యాంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఏ.క్యాంపులో పలు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్యలను గమనించిన కమిషనర్, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ టీ హోటల్ వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో సంబంధిత హోటల్ నిర్వాహకుడిపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే యస్ఏపి క్యాంపు, బళ్ళారి చౌరస్తా వద్ద నూతన బైపాస్ రహదారిని కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీ దారుడు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# అమరావతిని అలా అభివర్ణించడం సబబుకాదు

**నంద్యాల, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రరాజధాని అమరావతిని వేశ్యలరాజధానిగా వ్యాఖ్యానించిన వైకాపా నేత కృష్ణంరాజు, టీవీ యాంకర్ కొమ్మినేనిశ్రీనివాస్‌లతపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని నంద్యాల తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం డిమాండు చేసింది. ఇందులో భాగంగా ఆదివారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద తెలుగుమహిళా విభాగం అధ్యక్షురాలు విజయగౌరీ నాయకత్వంలో అమరావతిపై చేస్తున్న ప్రచారాన్ని ఖండించి నంద్యాల ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్లో సిఐ సుధాకర్‌రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విజయగౌరీ మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం ఉన్న అమరావతిని వేశ్యలరాజధాని అంటూ మాట్లాడటం రాజకీయ దురుద్దేశమన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు 45 ఏళ్ల రాజకీయజీవితంలో మహిళలను ఎప్పుడు అసభ్యంగా మాట్లాడలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు సతీమణి, మహిళాలోకాన్ని పార్టీ ఎంఎల్ఏలు, మంత్రులు అసభ్యంగా మాటాడిన అంశాన్ని గుర్తు చేశారు. టీవీ చానెల్ అమరావతి మహిళాలోకాన్ని కించపరుస్తూ డిబెట్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని విజయగౌరీ తెలిపారు.



నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల జైనాబి మాట్లాడుతూ ఇలాంటివి పునరావృతం కాకుండ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. రాష్ట్రప్రజలు 11సీట్లతో తగిన గుణపాఠం చెప్పిన ఇంకా బుద్దిరాలేదన్నారు. మహిళల కించపరిచిన జగన్ మోహన్‌రెడ్డి పార్టీకి ప్రజలు సున్నా సీట్లతో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ అమరావతి మహిళలపై చేసిన వాఖ్యలపై రాష్ట్రప్రభుత్వం, మహిళా కమీషనర్, ఎస్సికమీషన్, ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియా వెంటనే స్పందించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడినా.. ప్రోత్సహించినా.. చట్టరీత్యా కఠిన చర్యలు

**- రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ రాజశేఖర్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, జూన్08, ప్రభాతవార్త;**
నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సీఐ ఎన్.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతిభద్రతల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ఏమి జరిగినా మీరే బాధ్యులుగా భావించాల్సి వస్తుందన్నారు. రౌడీషీటర్లుగా ఎన్నాళ్లు జీవించినా వ్యర్థమని, మీలో మార్పు రావాలని సూచించారు. పేకాట, గ్యాంబ్లింగ్, మట్కా, మద్యం, అక్రమ రవాణా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసినా, ప్రోత్సహించినా శాఖాపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. మానవ జీవితం దేవుడిచ్చిన వరమని, అలాంటి జీవితాన్ని వ్యర్థం చేసుకోకుండా మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## చికిత్స పొందుతు కోలుకోలేక రైతు మృతి

**తుగ్గలి, జూన్ 8, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుడిసెగొప్పు రాళ్ళ గ్రామానికి చెందిన దబ్బాల నాగన్న (58) అనే రైతు అప్పుల బాధ తాళలేక శనివారం పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడ్డాడు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతు మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు తనకు ఉన్న మూడు ఎకరాల పొలంతో పాటు మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తు జవనం చేస్తున్నాడు. సొంత పొలంలో బోరు వేసేందుకు పంటల సాగు కోసం దాదాపు రూ.10లక్షలు అప్పులు చేశాడని, ఇటీవలే ఆరోగ్యం క్షీణించడంతో అప్పులు తీర్చే మార్గంలేక తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడడ్డాని స్తానికులు తెలిపారు. మృతుని కుమారుడు సోమశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు పమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు నగరపాలకలో ప్రజా వినతుల స్వీకరన

**నగరపాలక సంస్థ**
**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 9 ప్రభాతవార్త;**
ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్. రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## క్రీడలకు పుట్టినిల్లుగా.. ఆత్మకూరు

**: శ్రీశైలం నియోజకవర్గం క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రత్యేక అభినందనలు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న**

**ఆత్మకూరు జూన్ 9 ప్రభాతవార్త;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం నియోజకవర్గం క్రీడలకు పుట్టినిల్లుగా ఆత్మకూరు ప్రాంతం నిలిచిందని స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా స్పోర్ట్స్ క్లబ్ సేవలు విస్తృతంగా కొనసాగించి ప్రతిభావంతులు ఉన్న క్రీడాకారులను వెలిగి తీసి గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని వివరించారు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులకు మంచి ప్రోత్సాహాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రివర్యులు యువ నాయకుడు నారా లోకేష్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మరియు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ క్లబ్ అథారిటీ చైర్మన్ గా అనిమిని రవి నాయుడును నియమించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు క్రీడాకారులకు అందిస్తున్న సేవల్ని గుర్తుపెట్టుకుని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ పసిఫిల్ మున్నాను ప్రత్యేకంగా అభినందించారు వీరి వెంట ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ నిమ్మి కృష్ణ యాదవ్ స్పోర్ట్స్ క్లబ్ బృందం తదితరులు పాల్గొన్నారు,